www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 20 ఆగస్టు 2023

27న ఆటో యూనియన్ ప్రథమ మహాసభ

సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా ఆటో కార్మిక యూనియన్ ప్రథమ మహాసభ 27న శ్రీకాళహస్తిలో జరగనుంది. ప్రధానమైన తమ 16 డిమాండ్లను పరిష్కరించాలని ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆటో కార్మిక నాయకులు మురళి, సిఐటియు నాయకులు కె.లక్ష్మయ్య, బి.పద్మనాభయ్య. పి.మనోహరం, ఆటో కార్మిక నాయకులు సుందరరాజ, చంద్రయ్య, రమణయ్య, రఘు, కరీమ్, మునిక్రిష్ణ పాల్గొన్నారు.

ముక్కంటి క్షేత్రంలో...
'రాహుకేతువులు' తిష్ట

ఉచిత సేవల పేరుతో ఎంట్రీ / ట్రస్టు బోర్డు ఫిర్యాదులూ బేఖాతర్

ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందా ఆగేలా లేదు. అధికారపార్టీ సిఫార్సులతో ఉచిత సేవల పేరిట ఆలయంలోకి ఎంట్రీ ఇస్తున్న కొందరు విధులు మాని దళారుల అవతారమెత్తుతున్నారు. శీఘ్ర, అంతరాలయ దర్శనం పేరుతో భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఉచిత సేవల ముసుగులో ఆలయ పీఆర్వో కార్యాల యంలో తిష్ట వేసి దందాలకు పాల్పడుతున్నారు. దళారుల దందా కారణంగా ఆలయానికి భారీగా నష్టం వాటిల్లడంతో పాటు చెడ్డ పేరు మూట కట్టుకోవాల్సి వస్తోంది. ఈ విషయంపై ఆలయ ధర్మకర్తల మండలి పలు మార్లు ఆలయ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం.

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయం రాహు-కేతు సర్పదోష నివారణ పూజలకు ఖ్యాతి గాంచింది. ఈ పూజల కోసం దేశ, విదేశాలకు చెందిన భక్తులు నిత్యం వేలాదిగా వస్తుంటారు. రాహు-కేతు పూజల్లో రూ.500. రూ.750, రూ.1,500, రూ.2,500, రూ.5వేలు టికెట్లతో ఇలా ఐదు రకాల రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు నిర్వహిస్తారు. ఈ ఐదు రకాలకు సబంధించి రోజుకు సగటున 4వేలు వరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు జరుగుతాయి. వారాంతాల్లో 5వేలకు పైగా ఈ పూజలు జరుగుతాయి. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను కొంతమంది దళారులు శీఘ్ర, అంతరాలయ దర్శనం పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు. శీఘ్ర దర్శనం కోసం ఆలయం వారు రూ.200 టికెట్టు ఖరారు చేశారు. అయితే దళారులు ఈ టికెట్టు కొనుగోలు చేయకుండా భక్తులను అడ్డదారిలో దర్శనానికి తీసుకెళతారు. అలా తీసుకెళ్లినందుకు రూ.500 నుంచి రూ.1,000 వరకు భక్తుల వద్ద గుంజుతారు. ఇక అంతరాలయ దర్శనం పేరుతో రూ.1,000 వరకు వసూలు చేస్తున్నారు.

సామాన్య భక్తులకు వివిధ ఆంక్షలు విధించే ఆలయ అధికారులు దళారుల విషయంలో మాత్రం ఏ నిబంధన విధించడం లేదు. దళారులు వచ్చిన వెంటనే వారికి స్వాగతం పలుకుతూ దర్శనానికి అనుమతిస్తున్నారు. కొంతమంది దళారులు వాహనాల పార్కింగ్ ప్రదేశం నుంచే భక్తులతో దర్శనానికి ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. అంతరాలయ దర్శనానికి రూ.1,500 అవుతుందనీ, తమకు రూ.1,000 సరిపోతుందని చెబుతారు. దళారుల మాటలు నమ్మి వారు చెప్పినట్లు డబ్బు ఇచ్చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో ఓ దళారి భక్తులతో ఒప్పందం కుదుర్చుకునే వీడియో ఒకటి ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. దళారుల అడ్డాగా పిఆర్ఒ కార్యాలయం మారిందన్న విమర్శలను మూటగట్టుకుంది. ఉన్నతాధికారులకు 'దక్షిణ' సమర్పించగా వీరి ఆదాయం రోజుకు 5-10వేలు ఉంటుందని అంచనా. పాలకమండలి ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు మాత్రం 'ప్రజాప్రతినిధి నుంచి అనుమతి వస్తే రెండు గంటల్లో దళారులను ఏరిపారేస్తాం' అని ప్రకటించడం గమనార్హం.

ప్రశాంతంగా పంచాయతీ ఉప ఎన్నికలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, యంత్రాంగం

తిరుపతి జిల్లాలో పంచాయతీ ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఓ పంచాయతీ సర్పంచి, ఏడు వార్డుల్లో శనివారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరిగింది. 81.57శాతంగా పోలింగ్ నమోదయ్యింది. భారీ భద్రత మధ్య ఎన్నికలు నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి ఆదెం రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ప్రతి వార్డు మెంబర్‌కు, సర్పంచి అభ్యర్థికి ఎన్నడూ లేని విధంగా గన్‌మెన్‌లను కేటాయించారు. ఈ ఎన్నికల్లో టిడిపి, వైసిపి మద్దతుదారుల మధ్య పోటీ నెలకొంది. వైసిపి మద్దతుదారులే మెజార్టీగా గెలుపొందారు.

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండలం అడవికోయంబేడుకు వైసిపి మద్దతుదారు కె.కిరణ్‌కుమార్ సర్పంచిగా ఎన్నికయ్యారు. పుత్తూరు మండలం మూడో వార్డు మెంబర్‌గా వేపగుంట భారతి టిడిపి మద్దతుదారు గెలుపొందారు. పిచ్చాటూరు మండలం ఏడో వార్డు వైసిపి మద్దతుదారు ఎస్.బాలసుబ్రమణ్యం విజేతగా నిలిచారు. కోట మండలం కేశవరం గ్రామంలో వైసిపి మద్దతుదారు ఉల్లిపాయల పుల్లమ్మ గెలుపొందారు. వాకాడు మండలం కొండాపురానికి చెందిన ఏడో వార్డు వైసిపి మద్దతుదారు గిరిజ మల్లి గెలిచారు. దక్కిలి మండలంలోని ఆల్తాపాడు మొదటివార్డుకు వైసిపి మద్దతుదారు గుంటపోగుల మురళి గెలుపొందారు. అదే మండలానికి చెందిన ఐదో వార్డు వైసిపి మద్దతుదారు అభ్యర్థి నిడిగింటి

81.57శాతం పోలింగ్
వైసిపి మద్దతుదార్లదే హవా


అడవికోయంబేడుకు సర్పంచిగా కిరణ్‌కుమార్ గెలుపు

చిట్టెమ్మ గెలిచారు. సిరిపురం 8వ వార్డు వైసిపి మద్దతుదారు పాలేటి చిట్టెమ్మ గెలిచారు.

వేపగుంటలో టిడిపి మద్దతుదారు

వేపగుంట మూడో వార్డు ఉప ఎన్నికలో 41 ఓట్ల తేడాతో వేపగుంట భారతి గెలుపొందారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు ఇది నాంది అని

పుత్తూరులో వార్డుకు టిడిపి అభ్యర్థి వేపగుంట భారతి

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఎ.బాలాజీ ఆమెను గజమాలతో సత్కరించారు. టిడిపి అధ్యక్షులు డి.రవికుమార్, మాజీ మండల అధ్యక్షులు కరుణాయాదవ్, తడుకు సర్పంచి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

39 ఓట్ల తేడాతో సర్పంచిగా కిరణ్‌కుమార్ గెలుపు

పిచ్చాటూరు : అడవికేశవరం పంచాయతీ సర్పంచి ఉప ఎన్నికల్లో వైకాపా మద్దతుదారు కె.కిరణ్‌కుమార్‌నాయుడు 39 ఓట్ల తేడాతో టిడిపి అభ్యర్థి ఎం.ఎస్. రవిపై విజయం సాధించారు. గోవర్ధన్‌గిరి పంచాయతీలో వైకాపా మద్దతుదారు సుబ్రమణ్యం రాజు గెలుపొందారు. అడవికోడియంబేడులో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి భాస్కర్‌నాయుడు సతీమణి కెవి పుష్పవతి మరణించడంతో ఉప ఎన్నికకు దారితీసింది. 1033 ఓట్లకు గాను 805 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి సుబ్బారావు తెలిపారు. కిరణ్‌కుమార్‌కు 411 ఓట్లు, టిడిపికి 371 ఓట్లు రాగా, 11 ఓట్లు చెల్లలేదు. 12 ఓట్లు నోటాకు పడ్డాయి. డిఎస్‌పి శ్రీనివాసులు బందోబస్తు నిర్వహించారు.

10 ఓట్ల మెజార్టీతో ఉల్లిపాయల పుల్లమ్మ

కోట : కేశవరం పంచాయతీలోని ఐదో వార్డులో వైసిపి మద్దతుదారు ఉల్లిపాయల పుల్లమ్మ, టిడిపి అభ్యర్థి రేవతిపై 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

భూమన కరుణాకర్‌రెడ్డి చొరవతో...
సుదీర్ఘ సమస్యకు 'చెక్'

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలోని స్థలాల రిజిస్ట్రేషన్ నిలుపుదలకు ఉద్దేశించిన సెక్షన్ 22(ఎ)ను తిరుపతి ఎంఎల్ఎ హోదాలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రద్దు చేయించిన అంశం మరోసారి శనివారం చర్చకు వచ్చింది. కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఉదయం తిరుపతి నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిలు ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. దీనిపై రెవెన్యూ యంత్రాంగం సమగ్ర వివరణ ఇచ్చింది.

అసలు సమస్య ఇదే..

సెక్షన్ 22 (ఎ) కింద పోరంబోకు స్థలాలుగా పరిగణిస్తూ నగర పాలక సంస్థ పరిధిలోని తంబువాని గుంట, కొర్లగుంట, కొత్తపల్లి, చంద్రశేఖర్ రెడ్డి కాలని, ఎరుకల కాలని, జర్నలిస్ట్ కాలని (ఎట్టిమిట్ట), కసంగడ్డ-కెనడి నగర్, భగత్ సింగ్ కాలని (ఓబులేసు కాలని), సుందరయ్య నగర్, శారది నగర్, సూరయ్య కట్ట, చెన్నారెడ్డి కాలనీ, సంజీవయ్య నగర్, సింగాల గుంట, నరసింహ తీర్థం రోడ్డు, తాతయ్య గుంట, బొమ్మగుంట ప్రాంతాలకు సంబంధించిన స్థలాల రిజిస్ట్రేషన్లు కాకుండా

22(ఏ) భూములకు పరిష్కారం

నిలుపుదల చేసింది. దీంతో తిరుపతిలో ఐదు వేల నివాస గృహాల వరకు క్రయ విక్రయాలకు ఎలాంటి హక్కులు ఉండవు.

ఈ సమస్యపై రెవెన్యూ శాఖ వివరణ

గతంలో జీవో ఎం.ఎస్ నెం. 232ను 2004, మార్చి 4న ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ప్రభావం తిరుపతి అర్బన్ పరిధిలోని 17 ప్రాంతాల్లో 104 ఎకరాల పరిధిలో ఐదువేల నివాసాలపై తీవ్ర ప్రభావం పడుతుంది. తాజాగా వీటిని నిషేధిత సెక్షన్ 22(ఎ) కింద నుంచి తొలగిస్తూ ఆర్ఓసీ 283/2923 తేదీ 16/08/2023 ఉత్తర్వులు జారీ చేస్తూ జిల్లా కలెక్టర్‌కి పంపడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ తుది ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉంది.

టీటీడీ బోర్డుపై ఎన్నో ఆశలు..!

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా భూమ కరుణాకర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. త్వరలోనే సభ్యుల నియామకం జరగనుంది. ఈ నేపథ్యంలో సిఫార్సులు పొరుగు రాష్ట్రాల నుంచి ఎక్కువయ్యాయి. దీనిపై తర్జనభర్జన జరుగుతోంది. ఆశావాహుల సంఖ్య నానాటికి పెరిగిపోతోంది.

ఇప్పటికే జాబితా సిద్ధం చేయటం కోసం పలు మార్లు పార్టీ పెద్దలలో సీఎం జగన్ సమావేశం అయ్యారు. అయినా లిస్ట్ ఇంకా ఫైనల్ కాలేదు. వచ్చే రెండు మూడు రోజుల్లో జాబితా రిలీజ్ చేస్తామని సజ్జలు రామకష్ణ రెడ్డి ఇటీవలే అన్నారు. తిరుపతి తిరుమల దేశస్థానం బోర్డ్ చైర్మన్‌తో పాటు టీటీడీ బోర్డు మెంబర్లు 25 మంది వుంటారు. తాజాగా టీటీడీ చైర్మెన్‌గా భూమన కరుణాకర రెడ్డిని నియమించిన సంగతి తెలిసిందే. ఇక మిగతా 24 మంది బోర్డ్ మెంబెర్స్‌ను నియమించాల్సి వుంది. ఈ లిస్టులో కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి ఆలయ అభివద్ధికి పాటు పడుతున్న పారిశ్రామిక వేత్తలకూ చోటు కల్పించాల్సి వుంది. ఇంతే కాక వివిధ సామాజిక వర్గాల వారికి టీటీడీ బోర్డ్ మెంబర్లుగా ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో టీటీడీ బోర్డు కూర్పు అన్నది ఇప్పుడు కష్టంగా మారింది.

కాగా, ఎమ్మెల్యే కోటాలో ఏపీ నుంచి పేర్ని నాని, ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డి, అలజంగి జోగారావుకి బోర్డ్ మెంబర్లుగా అవకాశం దక్కనుందని ప్రచారం సాగుతోంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లా నుంచి సుబ్బరాజు, రంగావతి.. రాయలసీమ నుంచి ఆనందరెడ్డి సహా రాష్ట్రంలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రముఖులను.. కర్ణాటక నుంచి సిద్ధరామయ్య కోటలో దేశ్‌పాండేని తీసుకోనున్నారన్న చర్చలు సాగుతున్నాయి. అయితే ఇవన్నీ ఎంత వరకు నిజమో, లేదో ఇంకా తెలియాల్సి ఉంది.

పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ ఆఫీసు ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలో నూతనంగా ఏర్పాటు చేసిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని, ల్యాబొరేటరీని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. 34వేల చదరపు అడుగులతో రూ.16.50 కోట్లతో నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనానికి డాక్టర్ వైఎస్‌ఆర్ పర్యావరణ భవనంగా నామకరణం చేశారు. జూన్‌లో ఎన్నడూ లేని విధంగా263.13 మిలియన్ మెగావాట్ల విద్యుత్ వినియోగం పరిశ్రమల ఏర్పాటుకు నిదర్శనమన్నారు. ఎక్కడా కాలుష్యం లేకుండా కాలుష్య నియంత్రణ మండలి అనేక చర్యలు చేపట్టిందన్నారు. నూతన భవనంలో ఏర్పాటు చేసిన ల్యాబ్‌లో ఎప్పటికప్పుడు పరిశ్రమల్లో ఎలాంటి వ్యర్థాలు విడుదల చేస్తున్నాయో గమనించి అప్పటికప్పుడు చర్యలు చేపడతారన్నారు. ఆక్వారంగం ద్వారా జరిగే కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మద్దిల గురుమూర్తి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్లు మరకా శివకష్ణారెడ్డి, పాకా సురేష్, డాక్టర్ సునీల్ కుమార్, జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కెవి రావు సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, ఆర్.ఓ కడప అశోక్ కుమార్ పాల్గొన్నారు

భక్తుల భద్రతకు టీటీడీ 'పెద్దన్న' పాత్ర పోషించాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

శేషాచలం అడవులను టైగర్ కారిడార్ పరిధిలో తెచ్చినట్లు మంత్రి పెద్దిరెడ్డి జులైలోనే ప్రకటించారు. ఈ విషయంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని టిటిడి 'పెద్దన్న' పాత్ర పోషించాలి. గతంలో పెద్దపులులు 40 ఉండేవని, ఈ కాలంలో 80కి పెరిగాయని, పులుల విస్తృతి పెరిగిన నేపథ్యంలో నల్లమల అడవులు పులుల సంచారానికి, స్వేచ్ఛగా జీవించడానికి సరిపోవడం లేదన్నది వాదన. ఈ కారణాల రీత్యా శేషాచలం అడవులను టైగర్‌కారిడార్ పరిధిలోకి తెచ్చినట్లు మంత్రి ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. తిరుమలలో చిరుతపులుల ధాటికే బెంబేలెత్తుతున్న అధికారులు చిరుతల కంటే వంద రెట్లు బలమైన పెద్ద పులులు శేషాచలం అడవుల్లో ప్రవేశిస్తే ఏం చేస్తారో మరి. పర్యావరణ హితం కోరి, అటవీ చట్టాలను గమనంలో ఉంచుకుని, భక్తుల శ్రేయస్సును ప్రధానాంశంగా తీసుకుని ప్రభుత్వం నిర్ణయం చేయాల్సి ఉంది. సిసి కెమెరాలు, చేతికర్రలు తాత్కాలిక ఉపశమనాలని, శాశ్వత పరిష్కారం అనివార్యమన్నారు. ఫైర్‌లైన్ పనులు చేపట్టాలన్నారు. టిటిడి పరిధిలోని అటవీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, సంబంధిత శిక్షణ ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ అటవీ విభాగంలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. టిటిడి అటవీ విభాగంలో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేదన్నారు. అటవీ ప్రాంతంలో విధులు నిర్వహించాల్సిన కార్మికులను టిటిడి అధికారులు తమ ఇళ్ల దగ్గర పని చేయించుకోవడం, వాహనాలకు డ్రైవర్లుగా వినియోగించుకోవడం, రోడ్డు డివైడర్లు, పార్కుల్లో పనులు చేయించుకుంటున్నారన్నారు. తిరుమల కొండపై వన్య మగాలు కొత్త కాదని, భక్తులూ కొత్త కాదని వేటి పని అవి చేయకుండా అడ్డుపడడమే దీనికి ప్రధాన కారణమని ఆరోపించారు. ఎర్రచందనం స్మగ్లర్లకు బలమైన అండదండలు ఉండటం వల్లనే ఏళ్ల తరబడి అడవుల్లో చెలరేగిపోతున్నారన్నారు. టిటిడి చొరవ చూపి అన్ని విభాగాల మధ్య సమన్వయం సాధించాలన్నారు. తిరుమల కొండమీద అటవీశాఖ, టిటిడి అధికారుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేంత తీవ్రమైన విభేధాలు ఉన్నాయన్నారు. భక్తులశ్రేయస్సుకై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నడకమార్గాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సింది పోయి చిరువ్యాపారులను అడ్డుకోవడం, భక్తులకు ఆటంకాలు సృష్టించడం అర్థం లేని చర్యలని అభివర్ణించారు. **(కందారపు మురళి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి)**

ప్రజా'దృష్టి'

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. తిరుపతి నగరంలో చేపట్టబోయే పనుల్లో అవకాశం వున్నంత వరకు ప్రజాభివద్ధికి కషి చేయాలను డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశం కమిషనర్ హరిత సమక్షంలో జరిగింది. డిప్యూటీ మేయర్, కమిషనర్ మాట్లాడుతూ అందుబాటులోకి వచ్చిన ఫ్రీ లెఫ్టులు వలన చాలా ఉపయోగకరంగ వున్నాయని, మరిన్ని ప్రాంతాల్లోనూ ఫ్రీ లెఫ్టుల ఏర్పాటుకు ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. నగరంలో సుందరీకరణలో భాగంగ కొన్ని ముఖ్య కూడల్లలో

పచ్చదనం పెంపు, ఆహ్లాదం, విజ్ఞానం పెంచే విగ్రహాల స్థాపన చేసే విషయంలో అధికారులు పరిశీలించాలన్నారు. ఇటివల ప్రారంభించిన మ్యూజిక్ కళాశాల ఐలాండ్ వద్ద ఏర్పాటు చేసిన సంగీత వాయిద్య నమూన పరికరాలు ప్రజలను ఆకట్టుకుంట్టున్నాయని, అదేవిధంగా ఎం.ఆర్.పల్లె సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మాగాంధీ దండి మార్చ్ విగ్రహాలు ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని తీసుకువచ్చిన విషయాలను కమిషనర్ వివరించి, అలాంటివి తరహాలో మరిన్ని ఉంచేలా కొన్ని కూడళ్లను ఎంపిక చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

తిరుపతి నియోజకవర్గం పరిధిలో మంజూరైన అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గ అభివద్ధికి సంబంధిత అధికారులు కషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి నారాయణస్వామి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి నియోజకవర్గ సమీక్ష సమావేశం ఉప ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఫలితాలు సాధించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. టీటీడీ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ.. ఏపీ టిడ్కో ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి పేమెంట్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.

రేపు శ్రీకాళహస్తి నుండి
తలకోనకు ధర్మ ప్రచార రథం రాక

యర్రావారిపాలెం : శ్రీకాళహస్తి దేవస్థానం నుండి ధర్మ ప్రచార రథం ఆగస్టు 21వ తేదీ సోమవారం తలకోన పుణ్యక్షేత్రానికి రానున్నట్లు కార్యనిర్వహణ అధికారి జై కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రధాన అర్చకులతో తలకోన గుడి ఆవరణ యందు తలకోన సిద్దేశ్వర స్వామి వారికి సోమవారం కళ్యాణోత్సవం, ప్రత్యేక అలంకరణ పూజలు జరగనున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఛైర్మన్ భూమిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, పాలకమండలి సభ్యులు జయంత్ , నాగిరెడ్డి, రాజేశ్వరి, మంజుల, సురేష్, మధుసూదన్ శెట్టి తెలిపారు.


కిరణ్ కుమార్ రెడ్డి

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా కోలా ఆనంద్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా కోలా ఆనంద్ నియమితులయ్యారు. ఆ పార్టీ పూర్తి స్థాయి రాష్ట్ర కార్యవర్గాన్ని నియమిస్తూ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తనపై నమ్మకముంచి రాష్ట్ర కార్యదర్శి పదవి అప్పగించిన పురందేశ్వరికి ఆనంద్ కతజ్ఞతలు తెలియజేశారు.

టీచర్ నాగరాజుపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నాయుడుపేట

జడ్‌పి బాయ్స్ హైస్కూల్లో శుక్రవారం ఓ ఉపాధ్యాయుడు పిల్లలతో ఇటుకరాళ్లు ఎత్తించి, వారితో కూలి పనులు చేయించిన ఘటన ఫొటోలతో సహా 'ప్రజాశక్తి'లో ప్రచురితమయ్యింది. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చాపల వెంకటేశ్వర్లు స్పందిస్తూ పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న నాగరాజు తన గొప్పతనం కోసం సొంతంగా నిర్ణయం తీసుకుని విద్యార్థులతో చాకిరీ చేయించారన్నారు. కూలీలను పిలిపించి అటువంటి పనులు చేయించాల్సి ఉండగా, విద్యార్థుల చదువు దెబ్బతినేలా వారితో ఇటువంటి పనులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారి స్పందించి టీచర్ నాగరాజుపై చర్యలు తీసుకుని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు 'అల్లంకిత' విల్లాస్ బ్రోచర్ గ్రాండ్ ఓపెనింగ్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

కేకేఆర్ ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో కరకంబాడి రోడ్‌లోని బొమ్మల క్వార్టర్స్ ఎదురుగా అలంకిత విల్లాస్ బ్రోచర్ గ్రాండ్ ఓపెనింగ్ చేస్తున్నట్లు ఆ సంస్థ అధినేత మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. నూతన ప్రాజెక్టు వద్ద శనివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో అల్లంకిత విల్లాస్‌ను తీసుకొచ్చామన్నారు. విశాలమైన ప్రాంతంలో సరికొత్త డిజైన్లతో ఈ విల్లాస్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్క్వేర్ ఫీట్ పైన ఓపెనింగ్ సందర్భంగా 500 రూపాయల వరకు తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. ఆదివారం ఉదయం బ్రోచర్లు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తిరుపతి ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని, అన్ని సౌకర్యాలతో విలాసవంతమైన విల్లాస్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హనుమంత్‌నాయక్‌కు కన్నీటి నివాళి

తిరుపతి టౌన్ : తిరుపతి నగర 24వ డివిజన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు . శనివారం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఎంపి డాక్టర్ గురుమూర్తిలు భూపాల్ హౌసింగ్ కాలనీ నుంచి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

స్విమ్స్ అభివృద్ధికి దోహదపడాలి : టిటిడి ఈవో

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్‌కు వచ్చే రోగులకు డాక్టర్లు ప్రేమతో, నిబద్ధతతో సేవలు అందించాలని టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి అన్నారు. స్విమ్స్ డైరెక్టర్ సదా భార్గవి ఆధ్వర్యంలో డాక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఈవో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈవో మాట్లాడుతూ రోగులు భగవంతుని తరువాత డాక్టర్లను భగవత్ స్వరూపులుగా భావిస్తారన్నారు. తిరుపతిని ఒక మెడికల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి కృషి చేస్తోందన్నారు. టీటీడీ ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ స్విమ్స్ అభివద్ధికి టీటీడీ ఖర్చు చేస్తున్న నిధుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పిపిటి) ద్వారా తెలిపారు. స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, సిఈ నాగేశ్వరరావు, అదనపు ఎఫ్ ఏ అండ్ సిఏఓ రవిప్రసాదు పాల్గొన్నారు.

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విద్యార్థులు ర్యాగింగ్ వంటి వికృత చేష్టలకు దూరంగా ఉండాలని.. సీనియర్ విద్యార్థులు జూనియర్లను ఆదరించాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ సి రాఘవేంద్ర పేర్కొన్నారు. వెంకటేష్ పెరుమాళ్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాగింగ్ వంటి పెనుభూతాన్ని తరిమికొట్టడానికి సుప్రీం కోర్టు కఠినమైన మార్గదర్శకాలను రూపొందించిందని.. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థిని మరో కళాశాలలోనూ చేర్చుకోరని.. విద్యార్థి ర్యాగింగ్‌కు పాల్పడితే ఆ కళాశాలపై ఆ ప్రభావం ఉంటుందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి మాట్లాడుతూ ర్యాగింగ్ పాల్పడితే మూడు నెలల నుంచి జీవిత ఖైదీ విధించబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో పుత్తూరు న్యాయవాదులు మురుగేషన్‌రెడ్డి, సంజీవి, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్‌రెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బయ్యకు డీటీగా పదోన్నతి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పని చేస్తున్న మాసారపు వెంకటసుబ్బయ్యకు డిప్యూటీ తహశీల్దారుగా పదోన్నతి లభించింది. తన సేవలను గుర్తించి డీటీగా పదోన్నతి కల్పించడం సంతోషకరమని ఆయన తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు గుర్తింపు కార్డులు

ప్రజాశక్తి-ఏర్పేడు: మండల కేంద్రమైన ఏర్పేడు గ్రామపంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య గుర్తింపు కార్డులను అందజేశారు. గ్రామ పంచాయతీలోని 14 మంది పారిశుద్ధ్య కార్మికులకు ఆ గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్నట్లు శివయ్య తెలిపారు. విధులకు హాజరయ్యే పరిస్థితి కార్మికులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని శివయ్య సూచించారు. గ్రామపంచాయతీలోని పారిశుద్ధ్య పనులను సక్రమంగా అమలు చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తో పాటు సచివాలయం అధికారులు నాగూర్ రాజ్, రీట తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కుంభాభిషేకానికి విరాళం

ప్రజాశక్తి-ఏర్పేడు: నర్సనేరి గ్రామపంచాయతీలోని దుర్గపేరి గ్రామంలో శ్రీశ్రీశ్రీ విజయ గణపతి ఆలయ కుంభాభిషేకానికి విచ్చేసిన వైస్ ఎంపీపీ జమ్ము శ్రీనివాస్ యాదవ్ రూ.50 వేలు సర్పంచ్ డి. మునిరామిరెడ్డి చేతికి అందించారు. అలాగే వైసీపీ నాయకులు పట్ర సిద్దయ్య రూ.10116 అందించారు. ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు శ్రీనివాస్ యాదవ్, సిద్దయ్యలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి కేశవరెడ్డి, జాని, సంపత్, నవీన్ యాదవ్, వీర రాఘవరెడ్డి, మోహన్ రెడ్డి, సుబ్బు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజాసంక్షేమం

ప్రజాశక్తి - బాలాయపల్లి : ప్రజా సంక్షేమం టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల పార్టీ అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు పేర్కొన్నారు. శనివారం మండలంలోని మన్నూరు గ్రామంలో మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాము అందించిన సంక్షేమ పథకాలే నేడు మా కంటికి కనిపిస్తున్నాయన్నారు. మీ అందరూ ఆశీస్సులతో 2024లో చంద్రబాబుని సీఎంగా చేసుకుందామని కోరారు. అనంతరం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయి సత్యం నాయుడు, జడపల్లి కోటేశ్వరావు, ప్రసాద్ నాయుడు, సి వి కె నాయుడు, మన్నూరు బాబు రెడ్డి, దాసరి కోటేశ్వరరావు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిలో కారు దగ్ధం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

నాయుడుపేట - పూతలపట్టు ప్రధాన రహదారిలోని తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో తనపల్లి క్రాస్ సమీపంలో హుండాయ్ క్రెటా కారు షార్ట్‌సర్క్యూట్ వల్లే దహనమయ్యిందని అధికారులు తేల్చారు. తిరుచానూరు వర్మా విశ్వనాథ్ నగర్‌కు చెందిన యశ్వంత్ తన ఇంటి వద్ద నుండి స్నేహితులను కలుసుకుందుకు బైరాగి పట్టెడకు కారులో బయలుదేరారు. ఆ సమయంలో ఒకేరు వద్దకు వచ్చేసరికి బ్యానెట్ నుండి మంటలు ఎగిసిపడటంతో కారు డ్రైవర్ సీటులో ఉన్న యశ్వంత్ కారులో నుండి కిందకు దిగి పక్కకు వచ్చేశాడు. తర్వాత కారు పూర్తిగా దగ్ధమయ్యింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే కారు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. 2021 మోడల్ పెట్రోల్ కార్ అని, దీని విలువ 16 లక్షలని బాధితులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఫొటోగ్రఫీతో గడిచిన జ్ఞాపకాలు పదిలం

- ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా ఛాయాచిత్ర దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): గడిచిన 130 సంవత్సరాల క్రితం తిరుమల శ్రీవారి ఆలయం ముందు బ్రిటిష్ వారిని ఆహ్వానిస్తున్న ఫోటోలు, డోలీలలో భక్తులను మోసు కొస్తున్న ఫోటోలు గడిచిన జ్ఞాపకాలను గుర్తు చేస్తాయని .. ఫోటోగ్రఫీ గత సంఘటన వివరాలను తెలుసుకుంటూ మేధస్సును పెంచుకునే అవకాశం ఉందని తిరుపతి శాసనసభ్యులు, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ, ప్రెస్ క్లబ్ కమిటీ సంయుక్తంగా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ఫోటో గ్యాలరీని తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకానందుడిని ఫోటో వచ్చిన తరువాత చూసుకోగ లిగామన్నారు. అణగారిన మానవుడు ఎలా బతికాడో తెలుసుకునే రోజులు మున్ముందు వస్తాయని, అలాంటి రోజులు రావాలని కోరుకుంటున్నానన్నారు. సమాజంలో జరిగే సంఘటనలను సజీవ సాక్ష్యాలుగా ప్రజలకు అందించే ఫోటోగ్రాఫర్లకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ పరిమిత సమయం అనేది లేకుండా ఏ సంఘటనలు జరిగినా అక్కడకు వెళ్లి సంఘటనలను కళ్లకు కట్టినట్టు వాస్తవాలను చిత్ర రూపంలో బంధించే ఫోటోగ్రాఫర్ల విధులు గొప్పవన్నారు. సీనియర్ పాత్రికేయులు ఆర్ఎం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వత్తిలో ఉండే కళ ఉన్మాద లక్షణాన్ని కలిగి ఉంటుందన్నారు. ఏదేని సందర్భంగా జరిగిన సంఘటనలను తమ కెమెరాతో బంధించే ఫోటోగ్రాఫర్ ఎంతో సాహసాలను ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు అలిపిరి ఘటనలో ఎంతోమంది ఏం జరిగిందోనని భయపడుతుంటే మన ఫోటోగ్రాఫర్లు ఎంతో సాహసంగా సంఘటన స్థలానికి వెళ్లి ఆ పేలుళ్ల సంఘటనల చిత్రాలను బంధించగలిగారన్నారు. భవిష్యత్తులో ఫోటోగ్రాఫర్ అవ్వాలి అనే విధంగా ఫోటో ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేయాలని అసోసియేషన్ కు విజ్ఞప్తి చేశారు. తిరుమలలో జరిగే ఉత్సవాలు సంబరాలపై కూడా ఓ పుస్తకాన్ని రూపొందించి తీసుకువస్తే ఎంతో బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ ఆర్.శిరీష మాట్లాడుతూ సమాజంలోని ప్రజలకు సంబరాలను, ప్రమాదాలను, సంఘటనలను ఇలా అనేక కోణాల్లో అందిస్తున్న ఫోటోగ్రాఫర్లకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. అనంతరం తిరుపతి జిల్లా నూతన శాఖ సభ్యులకు, సీనియర్ ఫోటో జర్నలిస్టులకు అతిథులు సన్మానించి జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళహస్తి గిరిబాబు, తిరుపతి జిల్లాశాఖ అధ్యక్షులు రాధాకష్ణ, కార్యదర్శి లావణ్య కుమార్, కోశాధికారి శివయ్య, ఉపాధ్యక్షులు రాధాకష్ణ, కమిటీ సభ్యులు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, బాలచంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక లీలా మహల్ సర్కిల్ వద్దనున్న యశ్వంత్ ఫోటో స్టూడియో వద్ద ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ జాక్వెస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఎం రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఆదిశేష నాయుడు, సురేష్ బాబు, దొరబాబు, ఉమామహేశ్వర్, ముని కేశవులు, నీలకంఠేశ్వరరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ అందుబాటులో జగనన్న మహిళా మార్టులు

- రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: అందరికీ అందుబాటులో జగనన్న మహిళా మార్టులు, డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. శనివారం పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా కార్యాలయంలో అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు, మహిళల ఆదాయాన్ని పెంచేందుకు ఎన్నో వినూత్నమైన ఆలోచనలను ఆవిష్కరిస్తున్నామని, అందులో ఈ ఆహా క్యాంటీన్లు, జగనన్న మహిళా మార్ట్ లు, డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాల కేంద్రాలు చాలా కీలకమైనవని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు వారిలో ఉన్న నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని గుర్తించి ప్రభుత్వమే సహకారాన్ని అందించి వారి ఆదాయాన్ని పెంచే ప్రయత్నం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. డ్వాక్రా మహిళలకు బ్యాంక్ లింకేజీ కింద ఒక్కొక్క గ్రూపునకు రూ.20 లక్షలు , "జగనన్న తోడు" కింద గతంలో ఒక్కొక్కరికి రూ.10 వేలు ఇవ్వగా.. ప్రస్తుతం రూ.13 వేలు ఇవ్వడం జరుగుతోందని, అలాగే స్త్రీనిధి కింద రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రిలయన్స్, హెరిటేజ్, బిగ్ బజార్ వంటి కార్పొరేట్ సూపర్ మార్కెట్‌లకు ధీటుగా జగనన్న మహిళా మార్టులను ఏర్పాటు చేస్తున్నారని, వీటితో వ్యాపారాభివద్ధి చెంది మహిళల ఆదాయం మరింత రెట్టింపు అవుతుందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు, రాష్ట్ర డైరెక్టర్లు, కమిటీ ఛైర్మన్లు జిల్లా మెప్మా అధికారి, మునిసిపల్ కమిషనర్ కేఎల్ఎం ఎన్ రెడ్డి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించకుంటే చర్యలు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలస్థాయి అధికారులు సమయపాలన పాటించడం లేదని.. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని.. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ కార్యక్రమం జరిగినా ముందస్తుగా ప్రజా ప్రతినిధులే హాజరవుతున్నారు. అధికారులు ఎందుకు ఆలస్యంగా హాజరవుతున్నారని ప్రశ్నించారు. ఎవరైతే ఆలస్యంగా సర్వసభ్య సమయానికి హాజరవుతున్నారో వారికి వెంటనే నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రవీంద్ర బాబుకి ఆదేశించారు. జేజేఎం పథకంతో మండలంలో అన్ని గ్రామాలకు తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. అనంతరం వెంగమాంబపురం గ్రామ సర్పంచి బాపనపల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ జగనన్న లేఅవుట్ లలో తాగునీటి బోరు ఏర్పాటు చేయాలని కోరారు. వెంగమాంబపురం ఎంపీటీసీ చంద్రమౌళి మాట్లాడుతూ గత సర్వసభ్య సమావేశంలో అక్క సముద్రంలో తాగునీటి అల్లాడుతున్నారని అధికారుల దష్టికి తీసుకువచ్చినా.. ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారని ప్రశ్నించారు. ఎకపూడి గ్రామంలో శంకర్‌రాజు వ్యవసాయ పొలం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కోసం రూ.రెండు లక్షలు మంజూరయ్యాయి. అయితే ఆ పనులు తమకు తెలియకుండా చేస్తే ఊరుకునేది లేదని కాకపొడి గ్రామ సర్పంచ్ మల్లెమాల గోపికృష్ణారెడ్డి ప్రశ్నించారు. వెలుగు సిబ్బంది ఆలస్యంగా రావడంతో వెంటనే శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షులు పల్లంటి రాంబాబు నాయుడు, వైస్ ఎంపీపీ వాన పార్వతి మండల శాఖ అధికారి పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో అన్నదానం

ప్రజాశక్తి-కార్వేటినగరం: స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ లక్ష్మీపతి ఆధ్వర్యంలో శని వారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా డాక్టర్ మాట్లాడుతూ భక్తులు ప్రజలు వాళ్ళింట్లో జరిగే శుభకా ర్యాలు, పుట్టినరోజు, పెళ్లిరోజున ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి శని వారం ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఏర్పా టు చేసే అవకాశాన్ని ఉపయోగించుకున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అధికారి సురేష్ కుమార్, డాక్టర్ భాగ్యలక్ష్మి, శతి భాగ్యం, మౌనిక, సత్యవాణి,ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సరోజమ్మ పెంపకంతోనే సేవకుడయ్యా..!

- తల్లి జన్మదినంతో ఆర్డీవో కిరణ్ కుమార్ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-గూడూరు: తన తల్లి పెంకపంతోనే ఉద్యోగాన్ని పొందానని.. ప్రజలకు సేవ చేసే అదృష్టాన్ని పొందానని గూడూరు ఆర్డీవో కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆర్డీవో మాతృమూర్తి సరోజమ్మ జన్మదిన వేడుకలను గూడూరులో ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గూడూరు ఏరియా ఆసుపత్రిలో గర్భిణులు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆసుపత్రి వార్డులోనే జన్మదినం సందర్భంగా కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తన తల్లి జన్మదిన వేడుకలను ఆసుపత్రిలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సహకారం అందిస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని.. అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మకూరు సురేష్‌కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో ఆర్డీవో కిరణ్ కుమార్ స్వయంగా రక్తదానం చేయగా.. బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సైతం రక్తదానం చేశారు. అనంతరం ఓంసాయిరాం చారిటిబుల్ ట్రస్ట్‌లో నిరాశ్రయులకు దుస్తులు, భోజనం పంపిణీ చేశారు. అలాగే గూడూరు రూరల్ పరిధిలోని కందలి పంచాయతీ చేమిర్తి గ్రామంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కిరణ్ కుమార్ సహాయ సహకారాలతో మెడికల్ క్యాంపు చేపట్టారు. కందలి సర్పంచ్ బల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్డీవో కిరణ్‌కుమార్ తల్లి సరోజమ్మ 68వ జన్మదినం సందర్భంగా తమ గ్రామంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ షారీనా, ఆసుపత్రి సిబ్బంది, ఆశ్రమ కేర్ టేకర్, సిబ్బంది మెడికల్ సిబ్బంది, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, చెమిర్తి గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం సాధ్యం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : గో ఆధారిత ప్రకతి వ్యవసాయంతో పండించిన ఆర్గానిక్ ఆహారం తీసుకోవడంతో ఆరోగ్యం సాధ్యమవుతుందని..మానవ సంబంధాలను పెంచుకోవడంతో హాయిగా జీవితం సాగించవచ్చని ప్రకతి ఆహార నిపుణులు ప్రకతివనం ప్రసాద్ సూచించారు. పుత్తూరు ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పుత్తూరులోని అసోసియేషన్ కార్యాలయంలో ప్రకతి ఆహారంపై అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రసాద్ మాట్లాడుతూ అవసరమైన వారికి సహాయం చేయడం, మనసుకు నచ్చిన పనులు చేయడంతో హ్యాపీ హార్మోన్స్ ఉత్పత్తి అవుతాయని, ఇవి మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని చెప్పారు. పంటల సాగుకు రసాయన ఎరువులు వాడటంతో భూమి సారం కోల్పోయిందని, ఈ ఉత్పత్తుల్లో పోషకాలు ఉండవని తెలిపారు. సేంద్రియ ఎరువులతో సహజ సిద్ధంగా పండించిన పంట ఉత్పత్తుల్లో పోషకాలు మెండుగా ఉంటాయన్నారు. సిరిధాన్యాలైన రాగులు, సజ్జలు, జొన్నలు, అరికెలు, సామలు, కొర్రలు, ఊదలతో ఆహారం తీసుకోవాలన్నారు. ఆయా కాలాలకు సంబంధించి సీజనల్ ఫలాలు తీసుకోవాలని, వర్షపు నీటిని ఆల్కలైన్ వాటర్‌గా తయారు చేసుకుని తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చెన్నైకి చెందిన పారిశ్రామికవేత్త శోభారాజ, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.భాస్కర్ రాజు, కార్యదర్శి పి.కుప్పయ్య, పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ ఛైర్మన్ కె.శ్రీనివాసరావు, కార్యదర్శి డి.చంద్రమోహన్, సభ్యులు ఆర్సికె.రాజు, అసోసియేషన్ నాయకులు గుణశేఖర్ రెడ్డి, యుగంధర్ రాజు పాల్గొన్నారు.

సీపీఎం సీనియర్ నాయకులు ఖాజావలి మృతి

ప్రజాశక్తి-తిరుపతి బ్యూరో: సీపీఎం సీనియర్ నాయకులు ఖాజావలి (85) నెల్లూరు జిల్లా ఆత్మకూరులో శనివారం అస్తమించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించారు. ప్రజానాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులుగా వివిధ హోదాల్లో ఆయన పని చేశారు. బిల్డింగ్ రంగంలో విశేష కృషి చేశారు. నెల్లూరు జిల్లా నుంచి చిత్తూరుకు బంధువుల బృందంతో తిరుపతికి వచ్చిన ఆయన బంధువులందరినీ సిపిఎం పార్టీ నాయకులుగాను, కార్యకర్తలగాను, సభ్యులుగాను మార్చారు. చివరి వరకు పార్టీకి అంకితభావంతో కృషి చేశారు. మరణానంతరం తన పార్థివ దేహాన్ని తిరుపతి మెడికల్ కళాశాలకు అప్పగించాలని ఆయన రాసిచ్చారు. వారి మృతికి సీఐటీయు తిరుపతి జిల్లా కమిటీ తరపున తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

గునపాడులో 'భవిష్యత్తుకి గ్యారెంటీ'

ప్రజాశక్తి -గూడూరు : టీడీపీ నియోజకవర్గ అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు మహాశక్తి కార్యక్రమంలో భాగంగా చిట్టమూరు మండల పార్టీ అధ్యక్షుడు గణపర్తి కిషోర్ నాయుడు, కేతిరెడ్డి మోహన్ రెడ్డి సహకారంతో తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి గుండాల.లీలావతి ఆధ్వర్యంలో చిట్టమురు మండలం గునపాడు గ్రామంలో ఇంటింటికీ కరపత్రాలు పంచి టీడీపీని ఆదరించాలని కోరారు. అనంతరం మహిళలతో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దువ్వూరు భారతి, పార్లమెంట్ కార్యదర్శి గుండాల భారతమ్మ, నియోజకవర్గ అధ్యక్షురాలు తాళ్ళ సుబ్బమ్మ, మాజీ ఎంపీపీ ఎల్లసిరి మంజులమ్మ కౌన్సిలర్లు పిలెల శ్రీదేవి, ముప్పాళ్ళ సుబ్బరత్నమ్మ, కీర్తిపాటి సుధ, వెంకటేష్, గ్రామ నాయకులు సుధీర్, రమేష్ మస్తాన్, వెంకటేష్ తదిరులు పాల్గొన్నారు.

శైక్షిక్ భూషణ్ అవార్డులు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఏబీఆర్ఎస్ ం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తల నుంచి శైక్షిక్ భూషణ్ అవార్డుల కోసం దరఖాస్తులు కోరుతున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తల నుంచి ముగ్గురిని ఎంపిక చేసి వారికి అక్టోబర్ మొదటి వారంలో నాగపూర్ లో జరగబోయే ఏబిఆర్ఎస్ఎం జాతీయ కార్యవర్గ సమావేశాలలో ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, పురస్కారాన్ని అందించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య వైవీ రామిరెడ్డి వెల్లడించారు. ఆసక్తి ఉన్న విద్యావేత్తలు ఏబీఆర్ఎస్ఎం వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవడంతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యావేత్తలకు కోరారు.

పీఎంఏవై ఇళ్లకు బ్యాంకు రుణాలు

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: వెంకటగిరి పట్టణంలోని వెలుగు కార్యాలయంలో శనివారం తిరుపతి జిల్లా ఎల్‌డీఎం అన్ని శాఖల బ్యాంక్ అధికారులతో శనివారం సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న డీఆర్‌డీఏ మెప్మా, బ్యాంక్ అధికారులతో మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంతో మంజూరైన గృహాలకు అన్ని బ్యాంక్ అధికారులు నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. వ్యవసాయ రైతులకు ఆవులు, గేదెలకు పాల డెయిరీల ఏర్పాటుకు ఆర్థిక రుణ సహాయం చేయాలని, మంజూరు చేసే ముందే వారి సిబిల్స్ చెక్ చేసుకుని రుణాల ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, డీసీవో సురేష్ కుమార్ , ఆర్‌సెటీ చంద్రగిరి, సుబ్బారెడ్డి, మెప్మా, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

యాతలూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్ : యాతలూరు గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇంటింటికీ పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా.. ఆరా తీశారు. ఎస్టీ కాలనీలో తాగునీరు, రోడ్లు, ప్రభుత్వ గహాలపై ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పంజాం పెంచలమ్మ, పీఏసీఎస్ ఛైర్మన్ కాల్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నాగయ్య, పాపిరెడ్డి, గిరి రెడ్డి, వాలంటీర్లు, సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గాలక్సీ జడ్ ఫ్లిప్ 5 విక్రయాలు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ : శామ్‌సంగ్ 'మేడ్ ఇన్ ఇండియా' ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గాలక్సీ జడ్ ఫ్లిప్5 గాలక్సీ శుక్రవారం నుంచి విక్రయాలు ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి పి ఆర్ మహేష్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాలక్సీ జడ్ ఫ్లిప్ 5 సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్-ఎక్స్‌ప్రెషన్ పరికరం. గాలక్సీ జడ్ ఫోల్డ్5 అనేది పెద్ద స్క్రీన్‌తో అల్టిమేట్ పవర్‌హౌస్‌గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను అందిస్తోందన్నారు. మొదటి 28 గంటల్లో లక్ష మంది వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. శామ్‌సంగ్ ఐదవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు దఢమైన డిమాండ్ అనేది ఈ కేటగిరీలో భారతీయ వినియోగదారుల పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది అన్నారు. శుక్రవారం నుంచి సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు శాంసంగ్ .కామ్, అమెజాన్ తదితర వాటిలో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు.